




మా భూములు ఇవ్వం..

ప్రజాశక్తి-కందుకూరు: సబ్ కలెక్టర్ వంశీని రైతు జేఏసీ నాయకులు కలిసి కరేడు గ్రామంలో 30వ యాక్టు వెంటనే తొలగించాలి. గతంలో గ్రామసభ జరిగింది. మళ్లీ మళ్లీ గ్రామసభ జరుపుతామని అధికారులు ప్రకటించడంపై జాయింట్ కలెక్టర్‌కు గ్రామ ప్రజలు అభ్యంతరం తెలిపారు.అర్జీ రూపంలో సబ్ కలెక్టర్‌కి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. రైతు ఉద్యమ నాయకుడు , 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా వక్రీకరిస్తూ ప్రకటన చేయడం అధికారులకు తగదని అన్నారు. భూములను రక్షించుకోవటానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని సబ్ కలెక్టర్‌కి వివరించామన్నారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ అన్ని విషయాలను పరిశీలించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందుకూరు డిఎస్‌పి, సిఐలను కలిసి వినతి పత్రాలు సమర్పించామని శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో రైతు నాయకులు బొమ్మిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు ఆర్ మోహన్ ,పందలపాటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముందుకు..

◆79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పి. నారాయణ
◆అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
◆ఉద్యోగులకు అవార్డులు అందజేత



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందిస్తూ, శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా మన ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను మంత్రి తన సందేశం ద్వారా ప్రజలకు వివరించారు. వ్యవసాయశాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఒక లక్షా 35వేల ఎకరాల పంటలు సాగుచేసినట్లు చెప్పారు. పిఎం కిసాన్ పథకం కింద అర్హులైన లక్షా 68వేల మంది రైతు కుటుంబాలకు 2వేల రూపాయల చొప్పున, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక లక్షా 96వేల రైతు కుటుంబాలకు రూ.132 కోట్లను అందించినట్లు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 1454మంది రైతులకు రూ. 6.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను రూ.2.83 కోట్ల సబ్సిడీతో అందించినట్లు చెప్పారు. 80శాతం సబ్సిడీతో 33 వ్యవసాయ డ్రోన్‌లను సరఫరా చేసినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ ఉద్యానవన, బిందు తుంపర్ల సేద్యం, సహకార శాఖల్లో ఘణనీమైన ప్రగతి సాధించినట్లు చెప్పారు. జలవనరులశాఖ ప్రగతిని మంత్రి వివరిస్తూ 78 టిఎంసిల నిల్వ సామర్థ్యం గల సోమశిల రిజర్వాయరు కింద 2025-26 ఖరీఫ్ పంటకు 40.44 టిఎంసిల నీటి వినియో గంతో 3 లక్షల 64వేల ఎకరముల ఆయకట్టుకు సాగునీరు, కండలేరు జలాశయం నుంచి 16టిఎంసిల నీటివినియోగంతో 1.60లక్షల ఎకరముల ఆయకట్టుకు జిల్లాలో సాగునీరు అందించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. మెట్టప్రాంత వరప్రసాదిని అయిన ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్, ఆనంసంజీవరెడ్డి సోమశిల ఎత్తిపోతల పథకం పనులు జరుగుచున్నవని చెపాపరు. సోమశిల ప్రాజెక్టు మరమ్మతుల కోసం 3.87కోట్లు మంజూరై టెండరు దశలో ఉన్నట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 30వేల మందికి ప్రత్యేకంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీఓలు అనూష, పావని ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివద్ధిశాఖ, డ్వామా, నెల్లూరు నగరపాలక సంస్థ, గహనిర్మాణశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయశాఖ, జిల్లా అగ్నిమాపకశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, రోడ్లు, భవనములశాఖలు చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలుపుతూ చక్కగా ప్రదర్శించిన విద్యాశాఖ, సమగ్రశిక్షశాఖకు ప్రథమస్థానం, నెల్లూరు నగరపాలకసంస్థకు ద్వితీయస్థానం, వ్యవసాయ అనుబంధశాఖలకు తతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలను అందజేశారు. దేశభక్తి ఉప్పొంగేలా సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించారు. స్టాళ్లను సందర్శించిన మంత్రి, కలెక్టర్ సందర్శించారు. మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. 55మంది మాజీ సైనికులకు 180 ఎకరాల భూములకు సంబంధించి అసైన్‌మెంటు పట్టాలను అందించారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పది మంది చిరు వ్యాపారులకు రూ 5 లక్షల విలువ చేసే వ్యాపారానికి అనువైన షెల్టర్లను పంపిణీ చేశారు. ఒక్కొక్క షెల్టర్ విలువ రూ.50వేలు, ఐటిడిఎ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందించారు.


జెండా వందనం చేస్తున్న మంత్రి నారాయణ


నివాళులర్పిస్తున్న నాయకులు

నరసింహంకు జోహార్లు

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్
కందుకూరు నియోజకవర్గ సిపిఎం నాయకులు, చేవూరు మాజీ సర్పంచ్, నూతలపాటి నరసింహం ప్రథమ వర్ధంతి చేవూరు గ్రామంలో, శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరసింహం, ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసిన, ప్రజల మనిషి అని కొనియాడారు. తన కుటుంబ ప్రయోజనాల కన్నా, ప్రజల ప్రయోజనాలే , మిన్నగా ఎంచుకొని, కృషిచేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. గిరిజనులకు చదువులు నేర్పించి ఉన్నత స్థాయికి తీసుకురావాలని, తన ఇంటిని గిరిజన ఆశ్రమ పాఠశాల గా ఎన్నుకొని చదువు నేర్పించారు. ఆ స్కూలు ద్వారా అనేకమంది ఉన్నత పదవులు అధిష్టించి ఆర్థికంగా ప్రయోజనం పొందారు. ఈ దోపిడీ అంతం కావాలంటే, కమ్యూనిస్టు రాజ్యం వస్తే తప్ప పరిష్కారం కాదని, సిపిఎం లో చేరి, చేవూరులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందారు. తన కుటుంబాలను మొత్తం, కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షించారు. ఆయన ఆశయ సాధన కోసం, చేవూరు గ్రామంలో మరల కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు, కావలి ప్రాంత సీనియర్ నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, ఉలవపాడు ప్రాంతీయ కార్యదర్శి జి వి బి కుమార్, గుడ్లూరు, చేవూరు శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, ఇరువురి బ్రహ్మయ్య, సిపిఎం సీనియర్ నాయకులు, మద్దిశెట్టి జాలయ్య, దామా కిష్టయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుంకర విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు, ఎం శ్రీనివాసులు శ్రీనివాసరావు, ఎన్ వెంకటేశ్వర్లు, హై కోర్ట్ అడ్వకేట్ ఎన్ కృష్ణమూర్తి, డాక్టర్ వాణి, పద్మావతి, ఝాన్సీ, విజయ, స్టాలిన్, లక్ష్మమ్మ, మేనల్లుడు హరిబాబు, రమణ రావు, జయ రావు, నరసింహం సతీమణి అనసూయమ్మలు నివాళులర్పించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రారంభం


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
స్త్రీ శక్తి పథకం ద్వార మహిళల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తున్నామని,మంత్రి పి. నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ప్రధాన ఆర్‌టిసి బస్టాండ్ లో బస్సులను జెండా ఊపి మంత్రి పొంగూరు నారాయణ , పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. . ఆర్ టి సి బస్టాండ్ నుండి నవాబ్ పేట వరకు ర్యాలీగా ప్రారంభమైన బస్సు ల్లో మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ ,ప్రయాణించారు. నెల్లూరు నగరం లో మద్రాస్ బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూటమి మహిళలు, ప్రజలు తమ సంతోషం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్...సూపర్ హిట్ నినాదాలతో ఆత్మకూరు బస్టాండ్ పరిసరాలు మార్మోగాయి.

ప్రజాశక్తి-కందుకూరు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళ పక్షపాతి ప్రభుత్వం అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు.ముందుగా ఈ పథకము ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి డిపో అధికారులు మహిళలు పార్టీ నాయకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ మొన్న దీపం నిన్న తల్లికి వందనం నేడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఒక అన్నగా ఇంటికి పెద్ద కొడుకుగా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముం దుగా కందుకూరు నియోజకవర్గం మహిళలు అందరి తరపున కతజ్ఞతలు తెలియజేస్తు న్నామని తెలిపారు. . అనంతరం కందుకూరు ఆర్టీసీ డిపో నుండి మోపాడు గ్రామం వరకు ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసులు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుసారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, లింగ సముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ముఖ్య నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

శకటానికి ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలను ప్రదర్శించారు. అందులో నెల్లూరు నగరపాలక సంస్థకు సంబంధించిన శకటానికి ద్వితీయ స్థానం లభించింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ జ్ఞాపికను అందుకున్నారు.

మంచి పౌరులు గా రాణించాలి

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని పెద్ద పవని భలేరావ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన కా ం ్య (క ్ వ ా ని కి ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విద్యా కమిటీ చైర్మన్ డి. రమ, గ్రామ సర్పంచ్ ఎం.మరియమ్మ,వైస్ చైర్మన్ ఎం.రవి ,గ్రామ పెద్దలు గొర్రెపాటి సాంబయ్య, పూర్వ విద్యార్థి సంఘ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు కూరపాటి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని దేశాభివద్ధిలో భాగస్వాములు కావాలని, మంచి పౌరులుగా రాణించాలన్నారు.గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఎస్.జస్వంత్, టి.కౌశిక్,ఎం. బాలచందు,పి. తసిలిమాబాను,సి.హెచ్. నందిని మొదటి ఐదు స్థానాల్లో నిలిచారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఉత్తమ సేవలకు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: సమాచార పౌర సంబంధ శాఖలో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్నందుకుగాను ఎ పి ఆర్ ఒ అళహరి రవీంద్ర బాబు కు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఒ. ఆనంద్ ప్రశంసా పత్రం అందచేశారు. సమాచార శాఖ లో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ (వీడియో గ్రాఫర్) గా ఉత్తమ సేవలు అందిస్తున్న షేక్ కాలేషా కూడా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఏఎస్‌ఓ రాంప్రసాద్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ తోటపల్లి గూడూరు మండల సహాయ గణాంక అధికారి పివిఎస్‌టి రాంప్రసాద్ ప్రశంసా పత్ర పురస్కారం అందుకున్నారు. రెవెన్యూ అకాడమీ పేరుతో రెవెన్యూ అనుబంధ శాఖలకు అవసరమైన శిక్షణాంశాలు,

ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని చుండి మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ శ్రీ వెంకటేశ్వర కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీ వెంకటేశ్వర కు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించిన సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం అందుకున్న శ్రీ వెంకటేశ్వర కు సహూపాధ్యాయులు బంధువులు స్నేహితులు అభినందనలు తెలియజేశారు..

వాత్సల్యకు రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తమ గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు. నిరాధార బాలబాలికలు, వద్ధులు, నిరుపేదలకు అండదండలు అందించే నెల్లూరులోని జనహిత వాత్సల్య సేవా సంస్థకు రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావుకి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు వేమిరెడ్డి దంపతులు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని చెప్పారు.



చెక్కు అందజేస్తున్న వేమిరెడ్డి దంపతులు

పలుచోట్ల ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


నెల్లూరు జెంస్ ట్రస్టులో

జెంస్ ట్రస్టులో
నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి ట్రస్టులో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను కె జయరామిరెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య దినోత్సవం విశిష్టతను తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగఫలాన్ని స్వాతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో శాఖమూరి భోగేశ్వరరావు, నరసింహారెడ్డి, కోటేశ్వరరావు, సూర్యప్రకాశరావు వాసు, మంగలి పుల్లయ్య, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏ లో
ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి బి.మల్లికార్జున రెడ్డి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలను బహూకరించారు. రాబోవు పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నాను అన్నారు. కార్యాలయంలోని ప్రభుత్వ విధులలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.


నెల్లూరు కస్తూరిదేవి స్కూల్లో

నెల్లూరు కస్తూరిదేవి స్కూల్లో
ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరి విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


కోవూరులో రైతు సంఘం ఆధ్వర్యంలో

కోవూరులో :రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె బాబు ఆధ్వర్యంలో స్థానిక మైథిలీ సెంటర్‌లో జెండా ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, కూలీలు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో:ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
వైసిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులతో కలిసి ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి, కాకాణి పూజిత రెడ్డి లు జాతీయ జెండా ఎగరవేసి జండా వందనం చేశారు.కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: ఎందరో మహనీయుల త్యాగఫలంతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, 3వ నగర సిఐ దశరథ రామారావు అన్నారు. నెల్లూరు నగరంలోని ములుమూడి బస్టాండ్ ఆజాద్ సెంటర్ లో శుక్రవారం, 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత రామారావు జాతీయ జెం డాను ఎగురవేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ రామకృష్ణ, టిడిపి నాయకుడు ఖాదర్ బాషా, నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు, టిడిపి నేత తాళ్లూరి రాము, సిపిఎం నాయకులు చంద్రారెడ్డి, మేకల నాగేశ్వరరావు, ఆర్యాట్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు:గుడ్లూరులో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేసి మిఠాయిలు పంచారు. పోలీస్ స్టేషన్, ఎంపిడిఒ, తహశీల్దార్, తదితర ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.కార్యక్రమంలో సిఐ మంగారావు, ఎస్ఐ వెంకటర్‌రావు, తహశీల్దార్ విజయభాస్కర్, ఎంపిడిఒ వై.వెంకటేశ్వరరావు, డాక్టర్ సాయి ప్రియాంక, తదితరులు జెండాలు ఎగురవేశారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగరవేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక జడ్పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి లు కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం తహశీల్దార్, పోలీసు స్టేషన్, ఎంఇఒ, విద్యుత్ సబ్‌స్టేషన్, తదితర ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి, ఇంటూరి హరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: మహనీయుల త్యాయూగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు..ముందుగా జాతీయ నాయకుల చిత్రపటానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడారు.కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతలా, మున్సి పల్ కమిషనర్ కే అనూష, ప్రధానో పాధ్యాయులు ఎంవి నరసింహం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చైర్మన్ కొచ్చర్ల నాగలక్ష్మి, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాం డెంట్ కే విజయ్ శ్రీనివాస్, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునలో :నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్లో నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులుగా హాజరైన కరస్పాండెంట్ కె. రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ ప్రకాష్, వి. మర్రెడ్డి, కే. శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిబ్బంది జెండా వందనం చేశారు.


కందుకూరులో ఎంఎల్‌ఎ ఇంటూరి

టిడిపి కార్యాలయంలో: కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో జెండా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని పతాకా విష్కరణ చేసి ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు

వైసిపి కార్యాలయంలో
కందుకూరు వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరితో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముందుగా మువ్వన్నెల జాతీయ జెండాను పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం
మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య జెండా ఎగరవేశారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ 1 కనపర్తి మాల్యాద్రి, పోలీస్ స్టేషన్లో ఎస్సై నారాయణ, మండల ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ శ్రీనివాసులు,స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం జెండా ఎగరవేశారు.ప్రభుత్వ పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, జెండా ఎగరవేశారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో
ప్రజాశక్తి-కందుకూరు: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు, సిబ్బంది, ప్రాంతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రముఖ టిడిపి నాయకులు, కళాశాల బోధకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో
ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని ఓవిరోడ్ లో ఉన్న శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.34 బెటాలియన్ ఎన్‌సిసి క్యాడెట్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాన్ని ఎగురవేశారు.బి.ఆర్.అక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, స్వాతంత్ర సమరయోధుల సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, మహేష్,శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బారావు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో
ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ భవనంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ. విజయన్ జెండా ఎగరవేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి అవార్డులను అందించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడారు. విజన్ 2047 లక్ష్యాల వైపు ధడంగా అడుగులు వేయాలని విజయన్ ఉద్ఘాటించారు.



కృష్ణపట్నంలో

కృష్ణపట్నం ఓడరేవులో
ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కృష్ణపట్నం ఓడరేవులో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం జగదీష్ పటేల్ మాట్లాడుతూ, విద్యా, వైద్య మౌలిక సదుపాయాలకు పోర్ట్ పెద్ద పీట వేసిందన్నారు. సిఈఓ పోర్ట్ భద్రతా సిబ్బందికి అవార్డులను ప్రదానం చేశారు. మొక్కలను నాటారు. కార్యక్రమంలోసీఈఓ జగదీష్ పటేల్ సతీమణి చాందిని పటేల్, ఆయన తల్లి జవెర్బెన్ పటేల్, కుమారుడు యశ్ పటేల్ తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘ నంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, పాఠశాలలపై త్రివర్ణ పతకాలు రెపరెపలాడాయి. తహశీల్దార్, పోలీసు స్టేషన్, ఎంపిడిఒ, తదితర ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.
విద్యాదాత, సర్పం చ్ కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం గౌడ్ (సుబ్బారావు) పేర్కొన్నా రు. తోటపల్లిగూడూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వే డు కలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయు లు గురవయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సు బ్రహ్మణ్యం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో జితేంద్ర కుమార్, పాఠశాల ఛైర్పర్సన్ తిరకాల దివ్య, వార్డు మెంబెర్ ముత్యాలయ్య, విద్యా ర్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


నెల్లూరు రూరల్ సిపిఎం ఆధ్వర్యంలో

సిపిఎం ఆధ్వర్యంలో
ప్రజాశక్తి-నెల్లూరు: సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డైకస్ రోడ్డు సెంటర్లో 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్. రమణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలకు సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు ఎస్.కె. ఖలీల్, బి. నాగేశ్వరరావు, కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్‌కె షాన్‌వాజ్, సత్యం, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే. ఎగ్ బాల్, సిపిఎం, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

కలెక్టరేట్‌లో
ప్రజాశక్తి-నెల్లూరు: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జాతిపిత విగ్రహానికి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్, ఇతర అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

.కార్పొరేషన్ కార్యాలయంలో
ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్
నగర పాలక సంస్థ కార్యాలయంలో జెండా వందనం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ తో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మేయర్ నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మేయర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్తార్, రామకష్ణ,నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్‌పిలో
జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహానికి జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ జే మోహన్ రావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం జండా వందనం చేశారు.

ప్రశంసాపత్రం అందుకున్న తహశీల్దార్

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా అనిల్‌కుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టినప్పటి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలోని రెవెన్యూ భూసమస్యలను పరిష్కరించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తహశీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఉత్తమ సేవకులకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-కావలి : 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కావలి రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఆవరణంలో ఎంఎల్ఏ డి వి కృష్ణారెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఎం.సన్నీ వంశీకృష్ణల చేతుల మీదుగా ప్రభుత్వ వెనుక బడిన తరగతుల వసతి గృహంలో సంక్షేమాధికారులుగా విధులు నిర్వహిస్తూ, అంకిత భావం, క్రమ శిక్షణతో, విద్యార్థులకు సేవలు అందించిన..... 1)బంకి కోటి చలపతిరావు, ప్రభుత్వ బిసి బాలర వసతిగృహం, కావలి, 2)బి. శ్రీకాంత్, కళాశాల బాలుర వసతిగృహం, కావలి, 3)బి. విజయలక్ష్మి ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం కావలి వారికి ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో కావలి సహాయ బిసి సంక్షేమాధికారి వి.అరుణమ్మ, షేక్.బాషా, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి, ఎం.జయ రామయ్య, నాగేశ్వర వసతి గృహసంక్షేమాధికారి, షాహుల్ హాజరయ్యారు.

సింహాద్రి రావుకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-బిట్రగుంట : 79వ స్వాతంత్ర్య దినోత్సవ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సేవా విభాగంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు న్యూఢిల్లీకి చెందిన త్రేతాయుగ్ ఫౌండేషన్ వారు జాతీయ అవార్డును అందజేశారు. డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా నిరాశ్రయులకు, అనారోగ్యాలకు అందిస్తున్న సేవలు గుర్తించి త్రేతాయుగ్ ఫౌండేషన్ వారు జాతీయ అవార్డు ఇచ్చినందుకు సంతోషంతో పాటు బాధ్యత పెరిగిందని అన్నారు. భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధరణ కేంద్రానికి మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ సేవలకు విశిష్ట అవార్డు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధికారిణిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆత్మకూరు ఆర్‌డిఒగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందవలసిన అన్ని పథకాలను సమన్వయంగా అందచేస్తూ అందరి మన్ననలు పొందారని, ఆర్‌డిఒకు అవార్డు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఎస్ఐకు ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి ఎస్ఐ ఉమా శంకర్ విధినిర్వాహణలో అంకితభావంతో పనిచేశారు. ఈ మేరకు ఆయనకు గుర్తింపు లభించింది. నెల్లూరులో పేరెడ్ గ్రౌండ్ ఎస్పీ ఆఫీస్‌లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఎస్‌పి కృష్ణకాంత్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా నారాయణ రాజు

ప్రజాశక్తి-కలిగిరి: కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కప్పా నారాయణ రాజు కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విశిష్ట సేవలు అందించి నందుకు గాను 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత చేతుల మీదుగా ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ అవార్డును అందుకున్నారు. జిల్లా డిఎంహెచ్ఓ, కలిగిరి పి.హెచ్.సి. వైద్యాధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి, జిల్లా సహాయ స్టాటికల్ అధికారి రావుల రమేష్, కలిగిరి పిహెచ్‌సి సిబ్బంది నారాయణ రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉత్తమ సేవలకు అవార్డు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధికారిగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ ద్వారా విశిష్ట సేవ అవార్డు అందుకున్న ఆత్మకూరు పోలీస్ డివిజనల్ ఆఫీసర్ డిఎస్‌పి కె.వేణుగోపాల్‌కు ఆత్మకూరు ప్రాంత ప్రజలందరి తరపున అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

అవార్డు అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : విశిష్ట సేవలు అందించినందుకు గానూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా నెల్లూరులోని పరేడ్ గ్రౌండ్లో ఎస్‌పి చేతుల మీదుగా అవార్డు అందుకున్న షేక్ షబ్బీర్ భాషా. ఈ సందర్భంగా స్టేషన్‌లోని తోటి సిబ్బంది, మండల ప్రజలు షబ్బీర్ కు అభినందనలు తెలిపారు.

సిఆర్‌పి రఫీకి అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సిఆర్‌పి రఫీ వృత్తిపరంగా విశిష్ట సేవలు అందించినందుకు గాను 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నెల్లూరులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేశారు. రఫీకి అవార్డు రావడంతో ఎంఇఒలు జ్యోతి, సాయిప్రసాద్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

డాక్టర్ శ్రీధర్‌కు పురస్కారం

ప్రజాశక్తి-కావలి : కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారిగా సేవలం దిస్తున్న డాక్టర్ పాముూరు శ్రీధర్ రాష్ట్ర మంత్రి పొంగురు నారాయణ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. కావలి లాంటి చిన్న పట్టణంలో రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న తలసేమి యాడేకేర్ సెంటర్ విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్ పి శ్రీధర్ కృషి పురస్కారానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు డాక్టర్ శ్రీధర్‌ను అభినందించారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐ నజీర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, నందవరం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిలో ప్రాంతీయ వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పెత్తన సామి, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాలలో వార్డెన్లు, మహ్మద్ అలీ, సూర్యకుమారి జెండా ను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. సాయిరామ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలు, ప్రయివేట్ కార్యాలయాలు శుక్రవారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ఎన్.సుజనా, ఇఒ రామారావు, మండల వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ రమణయ్య, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ గున్నం సుశీల, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ సురేఖాసురేష్, నరసాపురం పంచాయతీ కార్యదర్శి గీతకుమారి విచ్చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు రామశేషమ్మ, ముంతాజ్ బేగం, పరమేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ ఏకుల శేషమ్మ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ డిప్యూటీ ఎంపిడిఒ ఎఒ కార్యాలయ సిబ్బంది, విడవలూరు బిట్వీన్ ఎంపిటిసి చలంచర్ల కామేశ్వరమ్మ, డీసీ చైర్మన్ శ్రీ పాశం శ్రీధర్ రెడ్డి, సత్యం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ, ఎంపిడిఒ గోపి శ్రీనివాస్, తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎస్ఐ ఎం.రఘునాథ్, విద్య, వ్యవసాయ మండల కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, జడ్పిటిసి నాగేంద్ర, వైస్ ఎంపీపీ మధు, పాల్గొన్నారు. విరువూరు సచివాలయంలో పంచాయతీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇతిహాస్ బేగం, మహిళా పోలీస్ ఆఫ్రిన్, వెల్ఫేర్ జలీల్, డి.ఎ. రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ మహేంద్ర, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: 79వ స్వాతంత్ర్య దినం వేడుకను పురస్కరించుకొని సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో జొన్నవాడ సెంటర్లోని చంద్రగిరి రోశయ్య స్మారక స్థూపం వద్ద ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ ఆధ్వర్యంలో ఘనంగా జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు, ఎస్‌కె జానీ బాషా, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు, ఎస్‌కె మునీర్ అహ్మద్, ఆవాజ్ మండల కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సంయుక్త నృత్య కళానిలయం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ నోటి ప్రసాద్‌రెడ్డి పూర్తి సహకారంతో కావలి పట్టణం వాయినందన ప్రెస్ రోడ్డులో ఉన్న శ్రీనివాసం కళ్యాణ మంటపంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండూరు పాలిశెట్టి, దాత కాంట్రాక్టర్ నోటి ప్రసాద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు నెల్లూరు సిద్ధేంద్రయోగి కళాక్షేత్రం నాట్యాచార్యులు డాక్టర్ సాంబశివరావు దేగల, డాక్టర్ బి సతీష్, డాక్టర్ విజయ భాస్కరరావు, డాక్టర్ పి శివప్రసాద్, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ కొండా రెడ్డి, లోక్ సత్తా మాల కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కావలి పట్టణంలోని కసాయి వీధిలోని ప్రతిష్టాత్మక "అక్స మసీద్" ఆవరణంలో మౌలానా ముఫ్తి మౌలానా సుహెల్ సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కావలి పట్టణ ముస్లిం ప్రముఖులు సర్దార్ కీర్మనిసప్దర్వుస్సేన్, మొగల్ సలీం బేగ్, జిలాని, కరీముల్లా, హఫీజ్, మౌలానా ఖలీల్, మౌలానాఫారుక్, మౌలానా మహబూబ్ బాషా, మౌలానా ఫుజాయిల్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కావలి ఆర్.డి.ఒ. కార్యాలయ ఆవరణంలోని జాతీయ జెండాను కావలి ఆర్.డి.ఒ. ఎం. సన్నివంశీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. డివిజన్‌లలో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, అతిథులను అలరించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం కావలి ఆర్‌డిఒ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, పాలకమండలి సభ్యులు డాక్టర్ పాముూరు శ్రీధర్, మద్దుల నరసింహారావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఇలింద్ర శ్రీవాణి, బెజవాడ ప్రసన్నకుమార్, కొండాపురం మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ తాడికొండ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కావలి ఐకాన్ వద్ద కావలి ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి ఆధ్వర్యములో 100 అడుగుల ఎత్తులో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు ఎంపి విపిఆర్, జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన కో ఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, అగస్టీన్, వినయ్, ఆది, మస్తాన్ నాయకులు పాల్గొన్నారు.

కావలి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఐ కావలి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమానికి సిపిఐ నాయకులు కె నాగరాజు, మల్లి అంకయ్య, దమ్ము దర్గాబాబు, పి బోసు, వేంకటేశ్, అదినారయణ, పద్మావతి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి యయూనివర్సిటీ కాలేజ్ కావలిలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరి శ్రీనివాసరావు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది స్టూడెంట్స్, ఫిజికల్ డైరెక్టర్ మణికంత పాల్గొన్నారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జ్ వి.వసుంధరాదేవి, రెక్టార్ డి.వినయకుమార్ రెడ్డి మరియు లక్ష్మీ వినయ్ కుమార్ రెడ్డి, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ ఆర్. మాల్యాద్రి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలం బొడ్డువారిపాలెంలోని ఆల్ఫా మెరైన్ లిమిటెడ్ కంపెనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కంపెనీ అధినేత సుధాకర్ యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం కంపెనీ సిబ్బంది మధ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, బెల్లం వెంకయ్య, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పలగాటి శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మోహన్, మేడ కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ ఆర్ఐ విఆర్ఒ పెంచలమ్మ, భారతి, పార్థసారథి, శిరీష, సిబ్బంది రాకేశ్, చింతల యేసోబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : తహశీల్దార్ నాసా శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ ఎన్.ప్రభాకర్, కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ వారి కార్యాలయాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వారి సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బోగోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ టిడిపి నాయకులు యన్నబత్తిన వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, పుచ్చకాయల రమేష్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బోగోలు బజార్ సెంటర్ నందు జహీర్, మాజీ సర్పంచ్ ప్యాట్రిక్, దేవరాల తిరుపతి, కాలు బాయ్, అబ్బులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్‌డిఒ బి.పావని జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పద్మజా కుమారి, అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు జిలాని, సాయి ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ జాతీయజెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి జెండా ఎగరవేసే వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఫీఖాన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ డిఇ కార్యాలయంలో డిఇ ఏడుకొండలు ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలం పరిధిలోని అన్ని గ్రామాలలోని పాఠశాలలో, సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.


ప్రజాశక్తి-అనంతసాగరం : మండల పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉప మండల అధ్యక్షులు శ్రీనివాసులు, అనంతసాగరం ఎంపీటీసీ సుజాతమ్మ, ఎంఈఓ, డిప్యూటీ ఎంపిడిఒ, కార్యాలయ ఎఒ, అన్నిశాఖల అధికారులు ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కె.అనిల్ కుమార్, ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో ఎంపిపి పద్మజా రెడ్డి, ఎంఇఒ జ్యోతి, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలోడైరెక్టర్ మదనయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం తహశీల్దార్ యనమల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం కోవూరు సివిల్ కోర్టు ప్రాంగణంలో ఘనమైన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జీ పి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ మేజిస్ట్రేట్ ఐ.కృష్ణయ్య, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కావలిలో అభివృద్ధి కార్యక్రమాలు



ప్రజాశక్తి-కావలి : కావలి ప్రాంతం కనకపట్టణంగా మారుతోందని, అనేక కార్యక్రమాలతో అభివృద్ధి దిశగా సాగుతుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని ఎన్‌హెచ్ 167బిజీలో భాగంగాట్రంక్ రోడ్డు విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.17 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణం చాలా అభివృద్ధి చెందుతోందని, అభివృద్ధికి సమాంతరంగా రహదారులు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కావలి టౌన్‌లో ట్రాఫిక్ విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి.. సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి నిధులు కోరామన్నారు. అడిగిన వెంటనే ఆయన స్పందించి రూ.17.06కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఎంపి వేమిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంఎల్ఎ కృష్ణారెడ్డి అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోడనీ, కావలి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.కావలి పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, జనసేన నాయ కులు గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి ముఖ్య నాయకులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు శుక్రవారం టిడిపిలో చేరారు. ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట శ్రీహరి, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సమాధి రవి, పల్లపు కొండలు, కస్య మల్లికార్జున, మామిడాల మధుమోహన్ తదితరులు టిడిపిలో చేరారు. వీరికి నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. కావలి మున్సిపాలిటీలో 40కి 40 వార్డు స్థానాలు గెలిచి కావలి మున్సిపాలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇచ్చే విధంగా కృషి చేద్దామని వారికి తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి తెలిపారు.

గ్రామాభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామపురం పంచాయతీ అభివృద్ధిలో అధికారులు ప్రజలు భాగస్వాములై ముందుకు సాగాలని సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి తెలిపారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో భాగ్య కుమారి మాట్లాడుతూ వ్యాపారులను చైతన్య పరిచి దుకాణాల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య సీతారామపురం సాధ్యమవుతుందని తెలిపారు. వ్యర్థాలను డంపింగ్ కేంద్రాల వద్దకు తీసుకుని పోయేలా శానిటరీ సిబ్బంది పనిచేస్తున్నారని, వీరు పనితీరు చాలా బాగుందని తెలిపారు. కార్యక్రమంలో సీతారామపురం పంచాయతీ టిడిపి ఇన్‌ఛార్జ్ దేవర వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్త్రీ శక్తి పథకం మంజూరు చేసినందుకుగాను ఆ గ్రామంలోని మహిళలు టిడిపి సీనియర్ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, సర్పంచ్ ముప్పూరి ధనమ్మ, నాయకులు పాల్గొన్నారు.

కావలిలో స్త్రీశక్తి పథకం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన "స్త్రీ శక్తి" మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, జండా ఊపి ప్రారంభించారు. మహిళలతో ఉచిత బస్సులో కావలి నుంచి తుమ్మలపెంట గ్రామం వరకు ఎంఎల్ఎ కృష్ణారెడ్డి ప్రయాణం చేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమపాళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎంఎల్ఎ కృష్ణారెడ్డి తెలియజేశారు. ప్రతిపక్షాలు సూపర్ సిక్స్ పథకాలపై హేళన చేస్తున్నా, చంద్రబాబు నాయుడు మాత్రం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు 40యేళ్ల రాజకీయ అనుభవంతో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ఎంఎల్ఎ తెలియజేశారు.

నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-కోవూరు

విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని జెబిఆర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన నలుగురు విద్యార్థులకు రూ.10వేల చొప్పున రూ.40వేల ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో నరసింహులురెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధ్యతారహితంగా పంచాయతీ కార్యదర్శి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీలో ఉన్న గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి శుక్రవారం నిర్వహించాల్సిన స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటల నుండి ప్రారంభిస్తే.. కోవూరుపల్లి సచివాలయంలో మాత్రం అందుకు భిన్నంగా నిర్వహించారని, విధులకు కూడా సరైన సమయానికి సచివాలయానికి రాడు అని, గ్రామస్తులు తెలిపారు. ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతులు పంపిణీ చేశారు. ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాలలో హిరోషిమా నాగసాకి డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొక్కంటి పోలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహంను జెడ్‌పిటిసి రాపూరు వెంకట సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పలువురుప్రజా ప్రతినిధులు పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలో యుద్ధాలతో సాధించలేనిది జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కమతం శోభ, వైసిపి మండల కన్వీనర్ పిచ్చిరెడ్డి, అగ్రహారం నాయకులు అక్కుల్ రెడ్డి వెంకట రెడ్డి, జెవివి నాయకులు వేము పెంచలయ్య, గౌరవరం ఎంపిటిసి కాలువ నరసింహులు, సిపిఎం నాయకులు మంగళ పుల్లయ్య పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి 'టిడిపి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అని.. స్త్రీ శక్తి పథకం ద్వారా అది మరోసారి నిరూపితమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ అన్నారు. ఆత్మకూరు మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే స్త్రీశక్తి పథకం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ ఈ పథకాన్ని ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ప్రారంభించారు. మహిళలు ప్రయాణించే బస్సును జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం చేపడతానని ఆనాడు మాట ఇచ్చారు. ఈనాడు రాష్ట్రంలో మహిళల కోసం స్త్రీశక్తి పథకం ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, బుజ్జిరెడ్డి, తదితరులున్నారు.